DD9 వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, నవంబర్ 24, 2025

## మహిళ సంఘాలు రుణాలను
# సద్వినియోగం చేసుకోవాలి

- మహిళ సంఘాలకు 26 కోట్లు వడ్డీ లేని రుణాలు
- మేడారం జాతర సమయంలో జాతీయ రహదారికి ఇరువైపులా ఫుడ్ కోర్ట్, దుకాణాలకు అనుమతి
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



6 లో







# ఇదేం.. గులాం గిరి

## పోలీసులు కేసు తీసుకోరు..
## రెవెన్యూ అధికారులు కనికరించరు..

- రైతును వేధిస్తున్న ఇసుక మాఫియా
- పట్టా భూమిలో అక్రమంగా ఇసుక డంపింగ్
- అనుమతి లేకుండానే అడ్డగోల దందాలు
- మహిళపై దాడి చేసినా పట్టింపే లేదు
- ఫిర్యాదు చేస్తే స్పందించని పోలీసులు
- రెవెన్యూ శాఖది కూడా అదే తంతు
- భాన్సువాడ నియోజకవర్గంలో మాఫియా బరితెగింపు
- అక్రమార్కులకు చెంచా గిరి చేస్తున్న అధికార యంత్రాంగం

ఇసుక మాఫియా చేస్తున్న అరాచకాలకు అంతే లేకుండా పోయింది. ఒక్కోసారి మనం ఉంది స్వతంత్ర భారతదేశంలోనేనా? అనే భావన కలిగించేలా చేస్తున్నారంటే వారి ఆగడాలు ఏ స్థాయి వరకు వెళ్లాయో అర్థం చేసుకోవచ్చు. ఇసుకసురాలంతా కలిసి మరొక ప్రపంచాన్ని ఏర్పాటు చేసుకున్నారేమో అందులో మనం భతుకుతున్నామేమో అనే భావన కలిగించేలా ఉంది. ఇక్కడ వీరు తయారుచేసిన వ్యవస్థ, అధికారులకు పిర్యాదు చేసిన ఉలకరు పలకరు, పేపర్ కి ఛానల్ కి విషయం చెప్పుదామంటే బెదిరింపులకు పాల్పడతారు ఇదేమి దారుణంరా మొర్రో అని మొరపెట్టుకోవడం తప్ప చేసేదేమీ లేకుండా పోయింది అని ప్రాంత వాసులు వాపోతున్నారు

భాన్సువాడ, (డిడి9 వార్తా)

2 లో

# అడవుల్లో రక్తపాతం

- మూగ జీవాల ప్రాణాలు తీస్తున్న వేటగాళ్లు..
- అక్రమ వేట మాఫియా వెనుక నడుస్తున్న చీకటి కుట్రలు
- కేజీ మాంసాన్ని రూ.వెయ్యికి అమ్ముతున్న వైనం
- మౌననిద్ర వహిస్తున్న అటవీ శాఖ అధికారులు

3 లో



అడవులు ఇప్పుడు పచ్చని జీవ వ్యవస్థ కాదని, అక్రమ వేటగాళ్లకు సురక్షిత జోన్‌లుగా మారిపోయాయని సాక్షాలు బహిర్గతమవుతున్నాయి. ఒకప్పుడు వన్యప్రాణులకు ఆశ్రయం ఇచ్చిన అడవులు, నేడు మూగజీవాల మృతిచెరగా మారుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సెలవు రోజు వచ్చిందంటే వేట 'పండగ' మొదలవుతుంది. ప్రభుత్వ సెలవులు, వారాంతాలు దగ్గరపడితే వేటగాళ్ల చలనం పెరుగుతోంది. అడవి ప్రాంతాల్లో ముందే ఉచ్చు బోన్లు, తాళ్ళ వలలు, తుపాకులతో సిద్ధంగా ఉంటూ, జింకలు, అడవి పందులు, కుందేళ్లు, లాంటి జంతువులను లక్ష్యంగా చేసుకుని అక్రమ వేట సాగిస్తున్నారు. - అశ్వాపురం, డిడి9 వార్త



## ఏజెన్సీ అడవుల్లో ఎన్నెన్నో అద్భుతాలు

- కాకులు దూరని కారడవుల్లో కాంతిపుంజాలు
- చింతలమోరీ అడవిలో వేలాది ఔషధ మొక్కలు
- వైల్డ్ లేఫ్ ప్రతినిధుల పరిశోధనలో వెలుగులోకి
- కేంద్ర, రాష్ట్ర అటవీశాఖ ఉన్నతాధికారుల దృష్టికి

3 లో

## మేడారం పనులే
# ఓ అద్భుతం

- ముమ్మరంగా జాతర పనులు
- సమ్మక్క-సారలమ్మల గద్దెలను నిర్మించడం ఓ వరం
- సీతక్క కృషి ఫలితమే ఈఅభివృద్ధి పనులన్నీ
- రూ 236 కోట్లతో అభివృద్ధి

6 లో






తెలంగాణ ప్రభుత్వము

జిల్లా : నిజామాబాద్ డివిజన్ : బోధన్

మండలం : పోతంగల్ గ్రామం : సుంకిని

వ్యవసాయ భూమి వివరములు తేది:05-01-2024

| క్ర.సం. | సర్వే నం. / సబ్ డివిజన్ నం. | విస్తీర్ణము ఎ.గు. | భూమి పొందిన పద్ధతి | రిమార్కులు | తహసీల్దార్ సంతకం |
|---|---|---|---|---|---|
| 1. | 225/ఊ | 1.1400 | దానము / బహుమానం | పట్టా | [illegible] |
| 2. | 222/అ | 1.0600 | దానము / బహుమానం | పట్టా | [illegible] |
| పూర్తి విస్తీర్ణం | | 2.2000 | | | |







# ఇదేం గులాం గిరి

## పోలీసులు కేసు తీసుకోరు..

## రెవెన్యూ అధికారులు కనికరించరు..

**భాన్సువాడ,నవంబర్ 23,(డిడి9 వార్తా)** ఇసుక మాఫియా నెలకొల్పిన ప్రపంచంలో మనం బతుకుతున్నామేమో అందుకే ప్రభుత్వం అధికారులు ఎవరు కూడా స్పందించని విధంగా నియంత పాలన ఇసుక మాఫియా చేస్తుందేమో అని అనిపించక తప్పదు వారి మితిమీరిన ఆగడాలు చూసినప్పుడు, ఒక వైపు ఇసుక మాఫియా రోడ్లని ఆరోగ్యాలని గుల్ల చేసి ఇప్పటికే ఊహించని నష్టాన్ని మిగిల్చినా ఇంకా వారి ఆగడాలు మితిమీరి దౌర్జన్యాఖాండా సాగిస్తూ దాడులకు పాల్పడం కూడా సర్వసాధారణం అయిపోయింది అదేం టో ఇంత జరుగుతున్న అధికారులలో చలనం రాదు ఇసుక మాఫియా కి అడ్డుకట్ట పడదు ఒక ప్రాంతం అని కాదు ఇసుక ఉన్న ప్రాంతం ఏదైనా అందరూ అనుసరించే పద్ధతి ఒక్కటే అయితే ఇప్పుడు వారి ఆగడాలు ఇంకా పెట్రేగి పట్టభూములు లాక్కుని ఏకంగా మహిళల పై కూడా దాడులు మొదలుపెట్టారంటే పరిస్థితి ఎంత దారుణంగా తయారయింది అర్థం చేసుకోవచ్చు. వివరాల్లోకి వెళితే ఇసుక మాఫియా చేతిలో బలవుతున్నామంటూ ఒక మహిళా ఆవేదన వ్యక్తం చేసిన సంఘటన నిజామాబాద్ జిల్లా భాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలం సుంకిని గ్రామంలో చోటు చేసుకుంది. తమ భూమిలో ఎటువంటి తమ అనుమతులు తీసుకోకుండా ఇసుక డంప్ చేస్తూ ఇదేమిటని అడిగిన వారిపై దౌర్జన్యానికి దిగడమే కాకుండా దాడికి పాల్పడ్డారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది.జరిగిన ఘటనపై పోలీసులకు పిర్యా దు చేస్తే చూస్తానంటూ కాలం వెల్లబు చ్చారే తప్ప చర్యలు తీసుకోలేదని చెప్పుకొ చ్చింది అంతే కాదు అది తమ పరిధి కాదని రెవిన్యూ కి సంబంధించిన విషయం అని చెప్పుకొన సాగారు తప్ప దాడి జరిగినందుకు పోలీస్ యంత్రాంగం కేసు కూడా నమోదు చెయ్యకుండా పంపించారని వాపోయింది. ఇదంత మండల మెజిస్ట్రేట్ తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్తే కనీసం స్పందించలేదని భాదితురాలు కన్నీటి పర్యంతం అయ్యింది. దీంతో ఏం చెయ్యలో తెలియక ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వారైనా న్యాయం చేస్తారని వెయ్యి కన్నులతో ఎదురుచూస్తున్నట్టుగా చెప్పుకొచ్చింది. ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఇసుక తీయడం ప్రారంభించి ఇసుకను ఇతర రాష్ట్రా లకు తరలిస్తున్నారని అక్కడ అధిక ధరలకు విక్రయిస్తూ లాభాలు గడిస్తున్నారని ఇందుకు ఇసుక అక్రమార్కులు ఏకంగా ప్రైవేట్ ఎస్కార్ట్స్ పెట్టుకుని ముందొక వాహ నం మధ్యలో ఇసుక వాహనం వెనుక మరో వాహ నం ఇలా ఇసుకను అనధికారకంగా తరలిస్తున్నారని శుక్రవారం రోజున పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తో తేట తెల్లమైంది అసలే అక్రమ వ్యాపారం అందులో ఇలా దౌర్జన్య కాండ ఏంటని ప్రాంత వాసులు ప్రశ్నిస్తున్నారు. సుంకిని గ్రామానికి చెందిన రైతు పెద్ద పటేల్ మారుతి తన పేరుపై ఉన్న భూమిలో కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఇసుకను డంప్ చేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన భార్య కవిత పేరుతో కలిపి ఉన్న సర్వే నంబర్ 225/ఊ, మొత్తం 1.14 గుంటల పట్టా భూమిపై నెలల తరబడి జరుగుతున్న ఈ అక్రమ కార్యకలాపాలపై సంబంధిత శాఖలకు ఫిర్యాదు చేసినా ఎటువంటి స్పందన రాలేదన్నారు

- రైతును వేధిస్తున్న ఇసుక మాఫియా
- పట్టా భూమిలో అక్రమంగా ఇసుక డంపింగ్
- అనుమతి లేకుండానే అడ్డగోల దందాలు
- మహిళపై దాడి చేసినా పట్టింపే లేదు
- ఫిర్యాదు చేస్తే స్పందించని పోలీసులు
- రెవెన్యూ శాఖది కూడా అదే తంతు
- బాన్సువాడ నియోజకవర్గంలో మాఫియా బరితెగింపు
- అక్రమార్కులకు చెంచా గిరి చేస్తున్న అధికార యంత్రాంగం

### బాధితులు వెల్లడించిన వివరాల ప్రకారం

కొంతమంది వ్యక్తులు యాజమాన్య పత్రాలు ఉన్నప్పటికీ, తమ భూమిపై బలవంతంగా ఇసుకను తరలించి పోసి, సాగు పనులు నిలిపివేయడం మాత్రమే కాకుండా, భూమిపై హక్కులను కోల్పో యే పరిస్థితికి తీసుకోస్తున్నారన్నారు ఈ విషయంపై రెవెన్యూ, పోలీస్ శాఖలకు పలు మార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పెద్దగా పట్టించుకోకపోవడంతో తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు.

### రైతు మారుతి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి

"కొన్ని నెలలుగా రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగాను. పాస్ బుక్, పట్టాదారు పత్రాలు నా దగ్గరనే ఉన్నాయి. అయినా న్యాయం జరగడం లేదు. మా భూమిలో ఎవరైనా వచ్చి ఇసుక వేస్తే ఆపే వారు లేరు. నా భార్యపై కూడా దాడి జరిగినా పోలీసులు కేసు తీసుకోలేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి సమస్యతో పాటు మహిళపై దాడి జరిగినా పోలీసు శాఖ స్పందించకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గ్రామస్తులు కూడా బాధితులకు న్యాయం జరగాలని కోరుతున్నారు.



### తాసిల్దార్ వివరణ :


### వారం రోజుల్లో సర్వేచేసి న్యాయం చేస్తాం

ఈ విషయంపై వివరణ కోరగా పోతంగల్ ఇన్ చార్జ్ తాసిల్దార్ మాట్లాడుతూ, "బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై వారం రోజుల్లో సర్వే టీమ్ ను పంపించి భూమి స్థితిని పరిశీలిస్తాం. ఎవరి భూమిలోనైనా అక్రమ ఇసుక డంపింగ్ జరిగితే కఠిన చర్యలు తీసుకుంటాం. బాధితుడికి పూర్తి న్యాయం జరగేలా చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.









# అడవుల్లో రక్తపాతం___

- మూగ జీవాల ప్రాణాలు తీస్తున్న వేటగాళ్లు..
- అక్రమ వేట మాఫియా వెనుక నడుస్తున్న చీకటి కుట్రలు
- కేజీ మాంసాన్ని వెయ్యి రూపాయలకు అమ్ముతున్న వైనం
- మౌననిద్ర వహిస్తున్న అటవీ శాఖ అధికారులు





**అశ్వాపురం, డిడి9 వార్త**

అడవులు ఇప్పుడు పచ్చని జీవ వ్యవస్థ కాదని, అక్రమ వేటగాళ్లకు సురక్షిత జోన్‌లుగా మారిపోయాయని సాక్షాలు బహిర్గతమవుతున్నాయి. ఒకప్పుడు వన్య ప్రాణులకు ఆశ్రయం ఇచ్చిన అడవులు, నేడు మూగజీవాల మృతిచెరగా మారుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సెలవు రోజు వచ్చిందంటే వేట 'పండగ' మొదలవుతుంది. ప్రభుత్వ సెలవులు, వారాంతాలు దగ్గరపడితే వేటగాళ్ల చలనం పెరుగుతోంది. అడవి ప్రాంతాల్లో ముందే ఉచ్చు బోన్లు, తాళ్ళ వలలు, తుపాకులతో సిద్ధంగా ఉంటూ, జింకలు, అడవి పందులు, కుందేళ్లు, లాంటి జంతువులను లక్ష్యంగా చేసుకుని అక్రమ వేట సాగిస్తున్నారు.

కిలో వెయ్యి రూపాయల "అడవి మాంసం" బ్లాక్ మార్కెట్ లో లభిస్తుందంటే ఎంతటి అక్రమ వ్యాపారం జరుగుతుందో స్పష్టమవుతుంది. వేటాడిన మాంసాన్ని గ్రామాల పరిసరాల్లోనే కాకుండా పట్టణాలకు కూడా రహస్యంగా సరఫరా చేస్తున్నారు. అడవి మాంసాన్ని "ప్రత్యేక వంటకం" అంటూ కిలోకి వెయ్యి రూపాయలు, కొన్ని చోట్ల రెండు వేల వరకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ అక్రమ వ్యాపారం వెనుక పెద్ద వలయంగా పనిచేస్తున్న దళారుల గ్యాంగ్ ఉందన్న అనుమానాలు తలెత్తుతున్నాయి.

**ఎక్కడ నిద్రపోతున్న అటవీ శాఖ?**

ఇంత పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నా అటవీ శాఖ అధికారులపైనే ఎక్కువ ఆరోపణలు వస్తున్నాయి. అనూహ్యంగా తగ్గిన పెట్రోలింగ్, గల్లంతైన బీట్ సిస్టమ్, అపరిపక్వ సమాచార నిఘా ఇవన్నీ వేట మాఫియాకు అండగా మారాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పలుచోట్ల ఫిర్యాదులు ఇచ్చినా పట్టించుకోకపోవడం, దాడుల సమాచారం ఉన్నా ముందస్తు చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు దారి తీస్తోంది. పర్యావరణ సమతుల్యతకు పెద్ద ప్రమాదం వేట మారింది. వన్యప్రాణులు తగ్గిపోతే అడవుల్లో సహజ సమతుల్యత దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆహార గొలుసు తెగిపోవడం, అడవుల్లో మానవ, జంతు ఘర్షణలు పెరగడం వంటి ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. పచ్చని అడవిలో నెత్తుటి మరకలు అంటిస్తున్న వేటగాళ్లపై నిఘా వ్యవస్థ నిద్రపోయిందని తెలుస్తోంది. మూగజీవాలను వెంటాడి మరి చంపుతుంటే వారిపై చర్యలు తీసుకోవడంలో అటవీ శాఖ అధికారులు అలసత్వం వహిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**అటవీ శాఖ నిర్లక్ష్యమా?**
**రాజకీయ ఒత్తిళ్లా?**

అడవిలో మూగజీవాల వేట నిత్యం జరుగుతున్న వాటిని అరికట్టడంలో అధికారులు చొరవ చూపకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యమా.. లేక వ్యవస్థలోనే పాతుకుపోయిన అవినీతి వేరులా.! లేక రాజకీయ ఒత్తిళ్ల అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే ఈ అక్రమ వేటలు ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో అడవులు మూగబోయిన శ్మశానాలుగా మారే ప్రమాదం ఉందని పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు.

# ఏజెన్సీ అడవుల్లో ఎన్నెన్నో అద్భుతాలు,,,!!

- కాకులు దూరని కారడవుల్లో కాంతిపుంజాలు,
- చింతలమోరీ అడవిలో వేలాది గాఔషదమొక్క లు,,
- వైల్డ్ లేఫ్ ప్రతినిధుల పరిశోదనలో వెలుగులోకి,,,
- కేంద్ర,,రాష్ట్ర అటవీశాఖ ఉన్నతాదికారుల దృష్టికి,,,
- తాడ్వాయి అడవుల్లో జీవ జాతుల వైవిద్యాలు,,
- పర్యాటకులకు కనువిందు చేస్తున్న అడవులు,,పనులు

**ఏటూరునాగారం క్రైం బ్యూరో**
**నవంబర్ 23 (డి డి9వార్త)**

ఏజెన్సీ అడవుల్లో ఎన్నెన్నొ అడువుల్లో అద్భుతాలు ఉన్నాయి, కాకులు దూరని కారడవుల్లో కాంతిపుంజాలు జీవిస్తున్నాయని వైల్డ్ లేఫ్ ప్రతినిధులు తెలిపారు, వారం రోజుల పాటు అడవులలో ప్రకృతి వైవిద్యాన్ని పరిశోదించారు, ఇందులో అనేకవిషయాలు తెలిశాయి, ఒకొక్క ప్రతినిధికి ఒకొక్క జీవజాతులు కనిపించాయని వెల్లడించారు, అటవీశాఖ అధికారుల అదృష్టమన్నారు, 10 నుంచి సుమారుగా 80 దాక జివజాతులు మా కంటపడ్డాయన్నారు ఇంకా మాకు కనిపించనివి ఎన్నెన్నొ ఉండవచ్చును ప్రకృతి ఒడిలో జీవించడం ఎక్కడా ఇంతవరకు చూడలేదన్నారు రాష్టంలోనె ఏ అడవిలా జీవజాతులు లేవన్నారు జీవజాతుల మనుగడ మానవులతొ ముడిపడి ఉంది. అడవులను కొల్లగొట్టితె అది మానవ మనుగడకే పెనుముప్పుగా పరిణమిస్తుందని అటవీశాఖ అధికారుల వెల్లడిస్తున్నారు, అయినప్పటికి అడవులను పెంచడంలేదు గాని పచ్చగా పెరిగేచెట్లను వాల్లస్వార్థాల కోసం నరికివేస్తున్నారు తాడ్వాయి సమీపంలోని బీరెల్లి కాటాపురం వెల్లెరోడ్డుకు అడవిలొ పర్యాటకుల కోసం రోడ్డును వేశారు అర్చిగేటును నిర్మించారు ఆహల్లాద కరంగా ఉండె అడవులు, వాగులు,తోగులు అడవిలొ దేశ,విదేశాల నుంచివచ్చిన పర్యాటకులు ఆదివారం సందర్సిస్తున్నారు, ఆది,,సోమ, రెండురోజుల పాటు అడవుల్లొ విహరించి మరుసటిరోజు వాల్లదేశాలకు వెల్తారు, ఆహల్లాదానికి తాడ్వాయి అడవులు మంచిపేరుగాంచాయి, వైల్డ్ లేఫ్ అధికారులు చేపట్టిన పనులు, పర్యాటకులుకు కనివిందుచేసె పక్షులు, చీతాకొకచిలుకలు, జలగలంచలొ గల గల పారేతోగు చల్లటివాతావరణం మంత్రముగ్దులను చేస్తుంది, ఈ అర్చిగోటును చూపెరులను ఆశ్చర్యపరుచుటకు ఆహల్లాదకరంగా మలిచారు గేటువలెనె ఉంటుంది కానిదాధిచెట్టురూపంగా కనిపిస్తుంది వర్షంకురిస్తె ఆ నీరంతా చెట్టుకొమ్మలపై నిలిచిచల్లటి వాతావరణాన్ని వెదజల్లుతుంది. నర్సింగాపురం సమీపంలోని అడవిలొ గుట్టపై బ్లాక్ బెర్రీ కంటె అద్భుతంగా ఉండే గుడిసెను ఆ గుట్టపై నిర్మించారు చల్లగా ఉండి బాగా ఎత్తుగా ఉంటుంది ఈ గుడిసెలొ ఉండి చూస్తె, భూపాలపెల్లి గోదావరి, చత్తీష్‌గడ్ ప్రాంతమంతా కనిపిస్తుంది, ఆ మాదిరిగా పర్యాటకులను కనులవిందుచేస్తున్నాయి,









# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- మంత్రీ సీతక్క...
- బీఆర్ఎస్ , బీజేపీ పార్టీలను వీడి కాంగ్రెస్ లో చేరికలు.....
- మంత్రి సీతక్క గారి సమక్షంలో బిఆర్ఎస్ , బీజేపీ పార్టీనీ విడి కాంగ్రెస్ పార్టీలో చేరికలు..

**తాడ్వాయి ( నవంబర్ 23 డిడి 9 వార్త) :-**

తాడ్వాయి మండలం , బయ్యక్క పేట గ్రామానికి చెందిన 35 మంది బిఆర్ఎస్ , బీజేపీ పార్టీకి చెందిన నాయకులు,మహిళలు కాంగ్రెస్ పార్టీ,ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై,ములుగు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు....

ఈ సందర్భంగా మంత్రీ సీతక్క గారు ములుగు క్యాంపు కార్యాలయంలో వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు......

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి , తాడ్వాయి మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్ , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి , తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర , బయ్యక్క పేట గ్రామ కమిటీ అధ్యక్షులు నేరటి సంపత్ , సూరకంటి గోవర్ధన్ , జిల్లా నాయకులు మండల నాయకులు , యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా భాస్కర్ రెడ్డి

**డిడి 9 వార్త, ములుగు బ్యూరో :**

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షునిగా చింతలపూడి భాస్కర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ధరం గురువారెడ్డి ఈనెల 22న నియామక ఉత్తర్వులు జారీ చేశారు. క్రికెట్ క్రీడల అభివృద్ధికి కృషి చేయాలని క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ క్రికెట్ లో ములుగు జిల్లా క్రీడాకారులను రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో ప్రోత్సహించడానికి కృషి చేస్తానని తెలియజేశారు. ములుగు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక కావడానికి నాకు సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురువారెడ్డి కి రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ చందర్ రెడ్డి కి మరియు రాష్ట్ర నాయకులు జైపాల్ కి కృతజ్ఞతలు తెలిపారు.



# పంచాయతీలు దండుగల పై వెంకటాపూర్ పోలీసులు ఫోకస్

- పంచాయతీలు చేసి దండగలు వేస్తే కఠిన చర్యలు
- వెంకటాపూర్ ఎస్ఐ చల్ల రాజు



**డిడి 9 వార్త, వెంకటాపూర్ :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండల పోలీసులు గ్రామాలలో జరిగే పంచాయితీలు జమానాతులు పెట్టే అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఇటీవల మండలంలోని ఓ గ్రామంలో జరిగిన అమానవీయ ఘటనలో తప్పు చేశాడంటూ పెద్ద మనుషులు తీర్పు చేసి 8 లక్షల రూపాయలు దండగ వేయడం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ పంపించారు. ఇలాంటి విషయాలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎస్సై చల్ల రాజు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాలలో చట్టానికి లోబడి ఎలాంటి దారుణాలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. కేసు నమోదు చేసుకుని చట్టపరంగా శిక్షించబడతారని ఆయన అన్నారు. ఎవరైనా చట్టాన్ని చేతిలోకి తీసుకొని గ్రామాలలో పంచాయతీలు చేస్తే, ప్రధానంగా పెద్ద మనుషులు సైతం శిక్షించబడతారని ఆయన హెచ్చరించారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు చెప్పిన సత్యం మరచిపోవొద్దు

- పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు
- లాభం కోసం ఉత్పత్తిలో అనివార్యంగా కల్తీ ఆహారం
- సామ్యవాద వ్యవస్థ ద్వారానే అందరికీ ఆరోగ్యం సాధ్యం



**బోనకల్,నవంబర్ 23,(డీడీ9 వార్త):**

ఆరోగ్యం ప్రజలందరి హక్కుగా గుర్తుంచుకోవాలని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. మండల కేంద్రమైన బోనకల్ సిపిఎం కార్యాలయంలో ఆదివారం అందరికీ ఆరోగ్యం అసాధ్యమా? అనే అంశంపై స్టడీ సర్కిల్ నిర్వహించారు. కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. పల్లా కొండలరావు మాట్లాడుతూ లాభం కోసం ఉత్పత్తి చేసే వ్యవస్థలో ఆహారం కల్తీ అవ్వక తప్పని పరిస్థితుల్లోకి నెట్టి వేయబడుతున్నామన్నారు. గ్రామాల్లో గేదెల సంఖ్యకు పాల వాడకం లెక్కకు పొంతన ఉందా? అని ప్రశ్నించారు. దీనిని గురించి ఆలోచించకుంటే రానున్న రోజుల్లో భారత దేశంలో ప్రతి ఇంట్లో ఓ కేన్సర్ పేషెంట్ ఉంటారని నిపుణులు చెబుతున్న గణాంకాలు ఆందోళన కలిగిస్తోందన్నారు. గాలి, నీరు, ఆహారం అన్నీ కాలుష్యంతో కూడుకోవడం వల్ల ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడిందన్నారు. శారీరక,మానసిక, సామాజిక ఆరోగ్యం కలిగి ఉంటేనే మనిషి సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉన్నట్లు గుర్తించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ 1948లో నిర్వహించిందని నేటికీ భారత్ లో ప్రజలకు ఆరోగ్యం పట్ల సరైన అవగాహన లేకపోవడం దురదృష్టం అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు చెప్పిన సత్యం మరచి పోయామన్నారు. మహా భాగ్యంతో ఆరోగ్యం వస్తుందనుకుని డబ్బు సంపాదన కోసం టెన్షన్ పెంచుకుని మానసిక ఒత్తిడి పెంచుకుని కొత్త రోగాలు కొని తెచ్చుకుంటున్నారన్నారు. 30 ఏండ్లకే సర్వ రోగాలు వస్తున్నాయన్నారు. ఆసుపత్రుల సంఖ్య పెరగడం అంటే అనాగరికత పెరగడమేనన్న మహాత్మా గాంధీ చెప్పారని నేటి సమాజంలో ఆసుపత్రుల సంఖ్య, స్పెషలిస్టుల సంఖ్యతో పాటు రోగుల సంఖ్య పెరుగుతోందన్నారు. అవసరం లేకపోయినా టెస్టులు, మందులు, ఆపరేషన్లు చేయడం పరిపాటి అయిపోయిందన్నారు. డాక్టర్లు పెట్టుబడిదారులు చెప్పిన టార్గెట్ల కోసం ఈ పని చేయడం దారుణమన్నారు. విద్య,వైద్యం, ఫార్మసీ లు మూడు పూర్తిగా ప్రభుత్వ రంగంలో మాత్రమే ఉంటే తప్ప పరిస్థితి మారదన్నారు. ఉత్పత్తి వ్యవస్థ పూర్తిగా ప్రభుత్వ రంగంలో ఉన్నప్పుడు మాత్రమే కల్తీ ఆహారం ఆగిపోతుందన్నారు. అందరికీ ఆరోగ్యం సాధ్యం కావాలంటే వ్యవస్థలో మార్పు కోసం సమిష్టిగా పోరాటం చేయాలన్నారు. వ్యక్తిగత అలవాట్లు సరిగా ఉంచుకోవడం ద్వారా, పౌష్టికాహారంపై, శరీర నిర్మాణంపై అవగాహన పెంచుకోవడం ద్వారా ఈ వ్యవస్థలో ఆరోగ్యంగా జీవించేలా చైతన్యం పెంచుకోవాలన్నారు. ఈరోజుల్లో కూడా చుక్కా రామయ్య, కేరళ సిపిఎం నేత అచ్యుతానందన్, బ్రిటన్ మహిళ ఎథెల్ కాటర్ హామ్ లతో పాటు గ్రామాల్లో కూడా వందేళ్ళకు పైగా జీవిస్తుండడం గమనంలో ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, ఐద్వా మధిర డివిజన్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత, వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు,సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్ , బూర్గుల అప్పాచారి ,చలమల హరికిషన్ రావు, పి.వి.అప్పారావు, కుక్కల కోటేశ్వరరావు,యనమద్ది శ్రీనివాసరావు,రామారావు, ఏసుపోగు బాబు, ఉప్పర శ్రీను, జర్నలిస్ట్ షరీఫ్ , జి.ప్రశాంతి, షేక్ సిలార్, మిరియాల వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి బాబా బోధనలు ఆదర్శప్రాయం ఐటీడీఏ ఏవో రాంబాబు

**భద్రాచలం, నవంబర్ 23 (డిడి9 వార్త):**

ప్రేమ, అహింస, సత్యం, ధర్మం, శాంతి.. ఇవే ప్రతి మనిషి జీవన ప్రయాణానికి అసలు దీపాలని బోధించిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా నినాదమని ఐటీడీఏ పరిపాలన అధికారి (ఏవో) రాంబాబు అన్నారు. ఆదివారం నాడు పుట్టపర్తి శ్రీ సత్యసాయిబాబా శతజయంతి సందర్భంగా భద్రాచలం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సిబ్బంది సమక్షంలో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏవో రాంబాబు మాట్లాడుతూ.. 1926 నవంబర్ 23న జన్మించిన సత్యసాయి బాబా 14 ఏళ్ల వయసులో అవతారం ఎత్తి, "మానవసేవే మాధవసేవ" అని చాటిన అవతారమూర్తి అన్నారు. విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, తాగునీరు వంటి ప్రజావసరాల కోసం బాబా ప్రారంభించిన సేవా కార్యక్రమాలు నేటికీ కోట్ల కుటుంబాలకు ఆశాకిరణాలుగా నిలుస్తున్నాయన్నారు. 166 దేశాల్లో పదివేలకు పైగా సత్యసాయి సేవా సంస్థలు సేవలందిస్తున్నాయని తెలిపారు. "సేవాభావమే నిజమైన దైవత్వం" అని ఆయన తన జీవనం ద్వారా నిరూపించారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ఐటీడీఏ సిబ్బంది కూడా గిరిజనులకు సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఆదినారాయణ, సిబ్బంది లక్ష్మయ్య, శ్రీనివాస్, రామ్ కుమార్, సాయి చందు, పవన్, జానీ, వీరయ్య, తులసి, సుజాత, పాల్గొన్నారు.





# జర్నలిస్టుల హక్కుల సాధనకు సమిష్టిగా పోరాడుదాం

- టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు
- బోనకల్ ప్రెస్ క్లబ్ లో టిడబ్ల్యూజెఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

**బోనకల్,నవంబర్ 23,(డీడీ 9 వార్త):**


జర్నలిస్టుల హక్కుల సాధనకు సమిష్టిగా పోరాడుదామని టీడబ్ల్యూజెఎఫ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు పిలుపునిచ్చారు.ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు.ముందుగా 10 మంది జర్నలిస్టులకు యూనియన్ సభ్యత్వాన్ని అందజేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మిగతా జర్నలిస్టులకు కూడా స్థానిక నాయకులు సభ్యత్వం అందించాలని పల్లా కొండలరావు కోరారు.ఎన్నో సంవత్సరాల నుండి జర్నలిస్టులుగా పని చేస్తున్న వారికి ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులు, ఇవ్వకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో యూనియన్ జర్నలిస్టులకు అండగా ఉంటుందని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం మధిర నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు. జర్నలిస్టులందరూ తమ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని, జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజాక్షేత్రంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్ యూనియన్ జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు,ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారు యంగల అమరయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి,ఉపాధ్యక్షుడు మంద సత్యానందం,కార్యదర్శి యంగల గౌతం,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ కె బడే, గౌరవ సభ్యులు షేక్ బాజీ షరీఫ్, కొణతాలపల్లి నాగేశ్వరరావు,తగరం రమేష్,ఎస్.కె మదార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముఖేష్‌కు ఘన సన్మానం

- సేవా భావంతో ముందుకు సాగుతున్న మాగి
- సమాజ సేవకు గుర్తింపుగా స్వేరోస్ ఆధ్వర్యంలో సత్కారం

**చింతకాని,నవంబర్ 23,(డీడీ9 వార్త):**

మధిర స్వేరోస్ ఆధ్వర్యంలో నాగులవంచ జూనియర్ కళాశాల అధ్యాపకులు.మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్‌కు ఘన సన్మానం చేశారు. సమాజ సేవ పట్ల అంకితభావంతో ముందుకు సాగుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధి, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలుస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతున్నందుకు గుర్తింపుగా ఈ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ ,మాగి ముఖేష్ సేవా కార్యక్రమాలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఆయన సహకారంతో అనేక కుటుంబాలు వెలుగు చూశాయని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గం స్వేరోస్ అధ్యక్షులు శాంపొంగు శ్యామ్ సుందర్ ప్రతినిధులు మాగి ముఖేష్‌ను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, స్వేరోస్ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



# జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మహిళకే ఇవ్వడం హర్షనీయం

- కార్యకర్త జీవితానికి న్యాయం..
- పార్టీ వర్గాల్లో ఉత్సాహ వెల్లువ
- మణుగూరు మండల అధ్యక్షులు పీర్నాకి నవీన్

**మణుగూరు, నవంబర్ 23, (డీడీ9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా తోట దేవి ప్రసన్న నియామకం జిల్లాలో రాజకీయ వర్గాల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. పార్టీ కోసం అంచెలంచెలుగా ఎదిగి, కార్యకర్తల మధ్య నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన ఆమెకు ఈ బాధ్యతలు అప్పగించడం "కష్టపడిన కార్యకర్తకు లభించిన గుర్తింపు"గా కాంగ్రెస్ శ్రేణులు అభివర్ణిస్తున్నాయి. ఈ సందర్భంగా మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ మాట్లాడుతూ తోట దేవి ప్రసన్న నియామకం కేవలం ఒక పదవి కాదని, ఇది పార్టీ పట్ల నమ్మకం, సేవ, త్యాగాలకు వచ్చిన గౌరవమని అన్నారు. అయన మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్‌ను జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేస్తూ, మండలస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కార్యకర్తలతో సన్నిహిత అనుబంధాలు కలిగిన నాయకురాలు దేవి ప్రసన్న అని టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో ఒత్తిళ్లు, అక్రమ కేసులు ఎదురైనా వెనకడుగు వేయకుండా, అడ్డంకులను లెక్కచేయకుండా పార్టీ పునాదులను బలపరిచేందుకు క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమించారు అని వివరించారు. కార్యకర్తలకు ఏ చిన్న అవసరం వచ్చినా ముందుండి అండగా నిలిచే స్వభావం ఆమె ప్రత్యేకత అని, "నేనున్నా" అన్న ధైర్యంతో పార్టీలో కొత్త ఉత్సాహాన్ని



నింపిన నాయకురాలిగా గుర్తింపు పొందారని ఆయన పేర్కొన్నారు.

**జిల్లా రాజకీయాల్లో కొత్త అధ్యాయం**

తోట దేవి ప్రసన్న జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టడం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి కొత్త అధ్యాయం ప్రారంభమైందని నాయకులు అభిప్రాయపడుతున్నారు. గ్రామస్థాయి కార్యకర్తల నుంచి సీనియర్ నేతల వరకు అందరినీ కలుపుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేయగల నాయకత్వ లక్షణాలు దేవి ప్రసన్న గారిలో ఉన్నాయని కొనియాడుతున్నారు.

**పార్టీ శ్రేణుల్లో హర్షా తిరేకాలు**

ఈ నియామకం పట్ల పార్టీ శ్రేణుల్లో సంబర వాతావరణం నెలకొంది. "కష్టపడ్డ వారికే పదవులు" అన్న సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టిన కాంగ్రెస్ పార్టీ వ్యవస్థపై విశ్వాసం మరింత పెరిగిందని కార్యకర్తలు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ తరపున మణుగూరు అధ్యక్షులు పీరినాకి నవీన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ నాయకత్వం, రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజ్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పోదెం వీరయ్య తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జాకారం గ్రామ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కొమ్మురాజు రజిత

- నియామక పత్రం అందజేసిన ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని

**డిడి 9 వార్త, ములుగు బ్యూరో :**

మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి సూచనల మేరకు ములుగు మండల జాకారం గ్రామ మహిళా కాంగ్రెస్ కార్యవర్గ కమిటి ఎన్నిక జరిగింది. ములుగు మండల జాకారం గ్రామములో మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎంపిక కొరకై మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు



గుంటోజు పావని విచ్చేసి జాకారం గ్రామ మహిళా కాంగ్రెస్ కమిటీని ఎంపిక చేసి, మహిళా కాంగ్రెస్ గ్రామ అధ్యక్షురాలిగా కొమ్మురాజు రజితని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.

**జాకారం గ్రామ మహిళా కాంగ్రెస్ కమిటీ...**

1. అధ్యక్షురాలు: కొమ్మురాజు రజిత
2. ఉపాధ్యక్షురాలు: సుధమల్ల పద్మ
3. ప్రధాన కార్యదర్శి: పోతరాజు సులోచన
4. అధికార ప్రతినిధి: ల్యాడ స్వరూప
5. కోశాధికారి: గండ్ర స్వప్న
6. కార్యదర్శి: గండ్ర సారక్క
7. సహాయ కార్యదర్శి: రాస స్నేహ

**కార్యవర్గ సభ్యులు...**

8. అల్లె రజిత
9. సీపతి అనూష
10. పోతరాజు రజిత
11. ఓరుగంటి గీత
12. చెంచాల లక్ష్మీ రేఖ
13. లద్దునూరి రమ
14. గంపలపెల్లి స్వరూప
15. ముప్పిడి భాగ్య
16. మూదం స్వప్న 17. తోట ఉమ
18. తోట సరిత ను జాకారం గ్రామ మహిళా కాంగ్రెస్ కార్యవర్గ కమిటీని నియమిస్తూ ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని నియామక పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ములుగు మండల మహిళా కాంగ్రెస్ ములుగు పట్టణ అధ్యక్షురాలు పిట్టల రాధిక, ములుగు పట్టణ కార్యదర్శి అల్లూరి సంధ్య, జక్కుల స్వర్ణ, కొయ్యడ లక్ష్మి, ఎండి. ఆసియా తదితర నాయకురాళ్ళు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కృషి

- ఎమ్మెల్యే వెంకట్రావు, పొదెం వీరయ్య చేతుల మీదుగా చీరల పంపిణీ

**భద్రాచలం, నవంబర్ 23 (డీడీ9 వార్త)**

నిరుపేద మహిళలను ఆదుకునే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరా మహిళా శక్తి' కార్యక్రమం కింద భద్రాచలంలో చీరల పంపిణీ జరిగింది. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (DRDA) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిరుపేద మహిళలకు మన రాష్ట్రంలోని చేనేత కార్మికులు తయారు చేసిన చీరలను అందించడం శుభపరిణామమని కొనియాడారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న అనేక మంచి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు ఈ సందర్భంగా మహిళలకు సూచించారు.

అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, చైర్మన్ శ్రీ పొదెం వీరయ్యను మండల నాయకులు, మాజీ ప్రజాప్రతి



నిధులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ చీరల పంపిణీ

**బోనకల్,నవంబర్ 21,(డిడి9 వార్త):**

రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే లక్ష్యంతో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు,కాంగ్రెస్ గ్రామ పార్టీ నాయకులు మాట్లాడుతూ, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీర అందించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటివి మహిళల పేరుతోనే మంజూరు చేస్తున్నారని, వారి అభ్యున్నతికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. అర్హులైన వారందరికీ చీరలు పంపిణీ జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# రామగుండం మున్సిపల్ సేవలు వినియోగించుకునేందుకు కాల్ సెంటర్ మరియు ఆన్లైన్ సౌకర్యాలు

**పెద్దపల్లి, నవంబర్23 (డిడి9 వార్త):**

మున్సిపల్ సేవలకు సంబంధించి తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి నగర ప్రజలు కాల్ సెంటర్ , ఆన్ లైన్ సదుపాయాలను ఉపయోగించుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు.

పారిశుద్ధ్యం , రోడ్లు , కాలువల సమస్యలు , నీటి సరఫరా , వీధి దీపాలు వెలగకపోవడం , తదితర అన్ని మున్సిపల్ సేవలకు సంబంధించి ప్రజలు కార్యాలయానికి వచ్చి ధరఖాస్తు సమర్పించవలసిన అవసరం లేకుండా కాల్ సెంటర్ , ఆన్ లైన్ లో తమ ఫిర్యాదులను నమోదు చేయడంతో పాటు పరిష్కార స్థితిని కూడా తెలుసుకునే సౌలభ్యం ఉందని అన్నారు.

స్మార్ట్ ఫోన్ ఉన్న వారు ప్లే స్టోర్ నుండి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ "సిటిజెన్ బడ్డీ యాప్ "డౌన్ లోడ్ చేసుకొని అందులో ఫిర్యాదు నమోదు చేయవచ్చని అలాగే వెబ్ సైట్ htpp:// egovindia.in లోని గ్రీవెన్స్ పేజీ లో కూడా తమ ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ 14420 కు ఫోన్ చేయడం ద్వారా కూడా ఫిర్యాదు నమోదు చేసుకునే సౌలభ్యం ఉన్నదని, అంతేకాకుండా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం లోని కాల్ సెంటర్ కు నేరుగా టోల్ ఫ్రీ నెంబర్ 18004257062, 1800 4258 927 లకు లేదా ఫోన్ నెం . 960 3666444 , 9392483959 (కంట్రోల్ రూమ్ ) లకు కు ఫోన్ చేస్తే ఫిర్యాదు స్వీకరించి నమోదు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.

కావున ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని మెరుగైన మున్సిపల్ సేవలను పొందాలని అమె కోరారు.

# పెద్దపల్లి జిల్లా డీసీపీ గా బాధ్యతలు తీసుకున్న భూక్యా రామ్ రెడ్డి



**పెద్దపల్లి, నవంబర్ 23 (డిడి9 వార్త)**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ నూతన డీసీపీగా భూక్యా రామ్ రెడ్డి ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. డీసీపి పుల్ల కరుణాకర్ స్థానం లో సీఐడీ విభాగంలో ఎస్పీగా పని చేస్తున్న భూక్యా రామ్ రెడ్డి ఐపిఎస్ గారు డీసీపీ గా నియమితులయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిరిసిల్ల లోని గర్జనపల్లి కి చెందిన ఆయన 1989 బ్యాచ్ ఎస్ఐ గా పోలీస్ శాఖలో చేరి అంచలంచలు గా ఎదిగి 2020 లో ఐపీఎస్ హోదా సాధించారు. డీసీపీ గారు మాట్లాడుతూ... ప్రజల భద్రత, శాంతి భద్రతా పరిరక్షణ, మహిళా, శిశు రక్షణ, సైబర్ నేరాల నియంత్రణ, యువతలో నేర ప్రవృత్తుల నివారణ, కమ్యూనిటీ పోలీసింగ్ వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకొని, ప్రతి పోలీసు సిబ్బంది సహకారంతో సమర్ధవంతమైన పోలీసింగ్ ప్రజలకు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని సమస్య పరిష్కారం కాకపోతే డీసీపీ ఆఫీసు కూడా రావాలని అన్నారు. ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా చేసే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని, గంజాయి సేవించే వారిని మరియు నిషేదిత మత్తు పదార్థాలు అక్రమ రవాణా, సరఫరా, నిల్వ చేయడం వంటి వాటిని ఉక్కుపాదం తో అణిచివేస్తామని తెలిపారు. ఏదైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఉంటే ఫోన్లో నేరుగా సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.





# మేడారం పనులె ఓ అద్భుతం..!!

- **కని,విని ఎరుగని విధంగాజాతర పనులు,,**
- **ఈ పనులన్నీ మహ యజ్ఞనం వలెనె,,**
- **సమ్మక్క-- సారలమ్మల గద్దెలను నిర్మించడం ఓ వరం,,**
- **సీతక్క కృషిపలితమె ఈఅభివృద్ధి పనులన్ని,**
- **రూ 236 కోట్లతొ ఏ ప్రభుత్వం కూడ చేయలేదు,,**

**ఏటూరునాగారం క్రైం బ్యూరో**
**నవంబర్ 23( డిడి9 వార్త)**

మేడారంలో ఓ మహ యజ్ఞనం జరుగుతుంది ఆదివాసీ బిడ్డగా ప్రజల మన్ననలు పొందుతు నిత్యంవాల్ల వెన్నంటి ఉంటున్నారు. సమ్మక్కసారలమ్మ దేవతలను ఓ వరంకోరినట్లుంది అందుకే మేడారంలో ఓ యజ్ఞనం జరుగుతుంది, చరిత్రలో కని ,విని ఎరుగని విధంగా అభివృద్ధిని చేపట్టి ప్రపంచంలోనె చరిత్రసృష్టించబోతున్నారు, సమ్మక్క సారలమ్మల దీవెనలతొ గద్దెలను విస్తరణ అభివృద్ధిని చేపట్టారు గద్దెలను కేవలం మూడునెలలొనె చేయించుటకు ప్రణాళికలు రూపొందించారు, ఇప్పటికే గోవిందరాజు,పగిడిద్దరాజు గద్దెలు పూర్తి దశకు వచ్చాయి, గద్దెలపై గిల్స్ ఏర్పాటు చేసి, దేవుల్లప్రతిమలను ప్రతిష్టచేయడమె మిగిలింది, ఇదిలా ఉండగా సమ్మక్క సాయలమ్మ దేవతల గద్దెల విస్తరణ పనులు కూడ ప్రారంభించారు,,ప్రహరీగోడ పూర్తయింది.,దానిపై స్తంబాలు పెడుతున్నారు, ఆర్ అండ్ బి అధికారులు పనులను జెట్ స్పీడుతొ చేస్తున్నారు, ఇదిలా ఉండగా ఊరిలొనుంచి ఊరట్టం స్తూపం దాక రోడ్డువిస్తరన పనులు కూడముమ్మరంగా చేస్తున్నారు మంత్రిసీతక్క కృషి ఎంతొ ఉంది, ప్రహరీకి అర్చీగేట్లు ఏర్పాటుచేసి రంగులు వేస్తె మహ అద్బుతంగా ఉంటుంది, మేడారం కీర్తి,,ప్రతిష్టలు ప్రపంచంలోనె విరాజిల్లుతాయి, ఆదివాసీల సంస్కృతి,,సంప్రదాయం ఉట్టిపడేవిధంగా మేడారం ఉండబోతుంది, మేడారం పనులు పూర్తయితె సీతక్క కృషి ,సేవలు కీర్తించు తున్నాయి, అదృష్టం పలించుతుంది, ఎన్నొ ఏండ్లకళ నెరవేరబోతుంది,రూ 236 కోట్లతొ ప్రభుత్వం చేపట్టింది ఏ ప్రభుత్వ హయాంలో కుడా పెద్ద ఎత్తున పనులు ఓ యజ్ఞనం వలెచేయలేదు,ద కాంగ్రేసుప్రభుత్వం ఓ చరిత్రను సృష్టించి సువర్ణ అక్షరాలతొ లిఖించబడుతుంది, చాలా అద్బుతంగా పనులు ఉండబోతున్నాయి,

**అబ్బురపరచెకళాతోరణం,!!**

గద్దెలచుట్టు నిర్మించ నున్న కళాతోరణం అబ్బుర పరనుంది,గద్దెల చుట్టు ఆరు కళాతోరణం ఎంతొ అద్బుతంగా ఉండబోతుంది, ఆర్కిటెక్ ఉన్నతాదికారులు వారంలోగా రాబొతున్నారు, ఈపనులన్ని పూర్తయితె గిరిజన సంప్రదాయం ఉట్టిపడేవిధంగా ఉండబో తుందంటున్నారు,ఎక్కడలేని విధంగా పనులు ఉంటాయని అధికారులు అంటున్నారు, అందరిని ఆశ్చర్యగొలిపేవిధంగా ఉంటాయన్నారు,



# కాంగ్రెస్ పెద్దపల్లి డిసిసి అధ్యక్షుడిగా రెండోసారి మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్

**పెద్దపెల్లి, నవంబర్ 23 (డిడి వార్త):**

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ రెండవసారి పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైనందుకు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు సామాన్య కార్యకర్త నుండి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా , కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారి శిష్యునిగా షాప్ చైర్మన్ గా పనిచేసి అందరి మన్ననలు పొందడం జరిగింది. 2023 సాధారణ ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొంది, రామగుండం అభివృద్ధికి మరియు పార్టీకి ఎనలేని సేవలు చేశారు కనుకనే అధిష్టానం తన సేవలకు గుర్తింపుగా రెండవసారి జిల్లా అధ్యక్షునిగా ఏఐసీసీ అవకాశం కల్పించడం జరిగింది ఈ యొక్క అధ్యక్ష పదవికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి, పిసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ గారికి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి, రాష్ట్ర మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, రవికుమార్, దీటి బాలరాజు, ముస్తఫా, గట్ల రమేష్, కొప్పుల శంకర్, చుక్కల శ్రీనివాస్, నాయిని ఓదెలు యాదవ్, ఆడెపు రవి, బుచ్చిరెడ్డి , దూళికట్ట సతీష్, గడ్డం శ్రీనివాస్, సన్నీ, పంజా శ్రీనివాస్, ఫజల్, దశరథం, బూర్ల శ్రీనివాస్, వంశీ, కుంటసది, నాగభూషణం గౌడ్, గుమ్మడి రవి తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.





# మహిళ సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- **మహిళ సంఘాలకు 26 కోట్లు వడ్డీ లేని రుణాలు**
- **మేడారం జాతర సమయంలో జాతీయ రహదారికి ఇరువైపులా ఫుడ్ కోర్ట్, దుకాణాలకు అనుమతి.**
- **రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**

మహిళా సంఘాల సభ్యులకు ఇచ్చే రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని , 26 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని , మేడారం జాతర సమయంలో జాతీయ రహదారికి ఇరువైపులా మహిళా సంఘాలకు ఫుడ్ కోర్ట్ , ఇతర దుకాణాలకు వ్యాపారాలకు ప్రత్యేక అనుమతి ఇస్తున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం మల్లంపల్లి మండల కేంద్రంలో మండల పరిధి లోని మహిళా సంఘాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 210సంఘాలకు 26 కోట్ల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నారని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటినుంచి తెలంగాణ మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని ఈ రుణాలను మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకుంటూ వ్యాపార రంగాలలో ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. మల్లంపల్లి మండల కేంద్రం నుంచి యువత ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రతిభ కనబరిచారని, టైర్ల పంచర్ షాప్ తో జీవనం కొనసాగిచ్చే వ్యక్తి కూతురు గ్రూప్ వన్ నోటిఫికేషన్ ద్వారా డీఎస్పీ ఉద్యోగం సాధించిందని మరి కొంతమంది యువత పోలీస్ టీచర్ ఉద్యోగాలకు కూడా ఎంపికయ్యారని వారందరిని అభినందిస్తూ వారి స్ఫూర్తి తోనే యువత కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మహిళలు కూడా వ్యాపార రంగాలలో మగవారికి దీటుగా ఆర్థిక అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. మేడారం జాతర సమయంలో వేలాది మంది భక్తులు జాతరకు వస్తు ఉంటారని ఈ సందర్భంగా జాతీయ రహదారికి ఇరువైపులా ఫుడ్ కోర్ట్స్ , దుకాణాలు , వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా అనుమతి ఈ అవకాశాన్ని మహిళలు సద్విని చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడారం పనుల్లో అధికారుల సేవలు అభినంద నీయం..!!

- **మండల అదికారులు చేదోడు వాదోడుగా పనులు,,**
- **తహశీల్దార్ ,ఎంపిడిఓ, డిఎల్పీ ఓ,,బృందం ఆహర్నిశలు,,**
- **మేడారంలోనె ఉండి పనుల్లో సాయం,,**
- **మంత్రిసీతక్క,,కలెక్టర్ దివాకర్ టి ఎస్ ప్రశంస,,**



**ఏటూరునాగారం క్రైం నవంబర్ (డి డి 9 వార్త)**

మహజాతర సమీపిస్తున్న తరుణంలో పనులు వేగవంతం కావలసి ఉంది, ఈక్రమంలో మండల అధికారులు తహశీల్దార్ సురేష్ బాబు బృందం ఎంపిడి ఓ,, డి ఎల్ పి ఓ శ్రీదర్ రావు, సేవలు అభినందనీయంగా ఉన్నాయి, సంబందితశాఖ అధికారులతో పాటుగా ఈ అధికారులు సేవలందిస్తున్నారు, మేడారంలోనె ఉంటూ పనులకు ఆసరగా పనిచేస్తున్నారు, మేడారం పనులు ప్రారంభం నుంచి మేడారం వెల్లడం సమీక్షకు హజరవడం మంత్రిసీతక్క, కలెక్టర్ దివాకర్ టి ఎస్ కు జవాబుదారిగ నిలుస్తున్నారు. తహశీల్దార్ బృందం అక్కడె ఉండి పనులకు చేదోడు, వాదొడుగా ఉంటున్నారు, తాడ్వాయి మండల అధికారులు పనితనం ప్రజలకు చేరువలొ ఉండి సమస్యలు పరిస్కరించడం ఎంతొ బాగుందని అంటున్నారు, మేడారంలొ ఉండి సేవలందించడం ఎంతొ అభినందనీయమని మంత్రి,,కలెక్టర్ సేవలను కొనియాడారు అందుబాటులొ ఉండి పనిచేయడం చలిప్రభావం పెరిగినప్పటికి మేడారంలొ నిద్రించి పనులకు హజరవడం మామూలు విషయం కాదంటున్నారు, తాడ్వాయి నుంచి మేడారం రావడం సాయంత్రానికి తిరిగి గమ్యస్తానాలకు వెల్లడం ఇబ్బందికరంగా ఉంది,కార్యాలయ బృందం మేడారంలోనె ఉండి సమస్యలను అక్కడినుంచె పరిస్కరిస్తున్నారు, నిజంగా తాడ్వాయి మండల అధికారులు ఎంతకష్టమైనప్పటికి ఉదయం నుంచి సాయంత్రం దాకా ఉండి ప్రజలకు సాయపడటం చేస్తున్నారు, ఎంతొదూరం నుంచి సమస్యలపై వస్తున్న ప్రజలకు యువకులకు ఉద్యోగులకు, మహిళలకు, విద్యార్థులకు సాయపడుతున్నారు ఇక్కడి అధికారులకు ఉన్నసిన్సీయార్టి ఎంతొగొప్పదంటున్నారు,



## కోటపల్లిలో 400 బాటిళ్ల దేశీధారు మద్యం పట్టివేత

**పెద్దపల్లి, నవంబర్ 23(డిడి 9 వార్త):**

రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ రాజేందర్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా అక్రమంగా తరలిస్తున్న 400 బాటిళ్ల దేశీధారును పట్టుకున్నారు. ఈ మద్యం విలువ సుమారు రూ.24,000 ఉంటుందని ఎస్ ఐ రాజేందర్ తెలిపారు. ఈ కేసులో అమరాజీ గ్రామం సిరొంచ (మహారాష్ట్ర)కు చెందిన సంజీవ్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్రమ మద్యం విక్రయాలు, రవాణాపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం కార్మిక వ్యతిరేక చర్య ..

- **పునః పరిశీలన చేయాలి. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్**

**పెద్దపెల్లి, నవంబర్ 23 (డిడి9 వార్త):**

బ్రిటిష్ విదేశీ వాదులతో కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ఏకపక్షంగా రద్దుచేసి సంపన్న బడా పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా మార్చడం 8 గంటలు తీసేసి 12 గంటలు, సమ్మె హక్కు, ప్రశ్నించే హక్కు ఉద్యోగ భద్రత హక్కు, కార్మిక వర్గం నిత్యం ఎదుర్కొంటున్న ప్రధాన హక్కులను హరించి వేయడం పున పరిశీలన చేయాలని ఏఐటియుసి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్రిటిష్ కాలం నాటి చట్టాలను రద్దు చేయడం విచిత్రంగా వింతగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ పాలన సంపన్న వర్గాలకే అని అర్థం అవుతుందని కార్మిక వర్గం అర్థం చేసుకుని పోరాటాలకు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు.





## సింగరేణిలో 'అధికారుల ... 'రిలే' నిరాహార దీక్షలు

**పెద్దపెల్లి, నవంబర్ 23 (డిడి 9 వార్త):**

సింగరేణి అధికారుల సంఘం ఆధ్వర్యంలో, అధికారుల సమస్యల పరిష్కారం కోసమై ఆదివారం గోదావరిఖనిలోని సిఎంఓఏఐ కార్యాలయంలో అధికారులు పెద్ది నర్సింహులు, పొనుగోటి శ్రీనివాస్ సెంట్రల్ జనరల్ సెక్రటరీ,& సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

**అధికారుల వేతనాల్లో భాగమైన, PRP**

బకాయిలు, గత రెండు సంవత్సరాలుగా చెల్లించని కారణముగా పలు రకాలుగా నిరసనలు చేపట్టామని, యాజమాన్యం నుండి ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

బకాయిల చెల్లింపులో, జరుతున్న అసాధారణ ఆలస్యాన్ని నిరసిస్తూ, ఆందోళనతో రిలే నిరాహార దీక్షలు చేపట్టినట్టు తెలియజేశారు.

**ఇదే విషయమై, గతములో,**

14రోజులు బ్లాక్ బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగినది. తదుపరి యాజమాన్యానికి, ఈ నెల 9వ తారీకు న, నోటీసు ఇచ్చినప్పటికీ, ఈ విషయం లో పురోగతి లేనందువల్ల ఆందోళనలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో బి.మల్లేష్, కె.వెంకటేశ్వర్ రెడ్డి, పంతుల, సంజీవ్ లు, RG1, SRP,RG2, STPP ఏరియాల అధ్యక్షుల తోపాటు, కె.మల్లేష్, పెరుమాళ్ళ శ్రీనివాస్, అంజయ్య, జక్కారెడ్డి,

శ్రీనివాస్(STPP) లు పాల్గొనగా ,ఆన్ లైన్లో, టీ.లక్ష్మీపతి గౌడ్ సెంట్రల్ ప్రెసిడెంట్, వెంకటాచారి, నర్సింహ్మారావు,

యస్.రమేష్, శివ ప్రసాద్, కోలా శ్రీనివాస్, మదన్ నాయక్, చిల్క. శ్రీనివాస్ లు, కార్పొరేట్, కొత్తగూడెం, భూపాలపల్లి, మందమర్రి, ఇల్లందు, అర్జీ3, మణుగూరు, బెల్లంపల్లి ఏరియాల అధ్యక్ష కార్యదర్శులు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ నిరసన 30 తారీకు వరకు కొనసాగించి, అప్పటికి ఏ నిర్ణయం రానిచో, డిసెంబర్ 1 తారీకు నుండి నోటిస్ లో తెలిపినట్టు, వర్క్ టు రూల్ చేపట్టనున్నట్టు తెలిపారు.

# కోటి చీరల పంపిణీ ప్రభుత్వ లక్ష్యం

**భూపాలపల్లి నవంబర్ 23 ( డి డి 9 వార్త )**

కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏ.ఎస్.ఆర్ గార్డెన్స్ లో భూపాలపల్లి శాసన సభ్యుడు గండ్ర సత్యనారాయణ అధ్యక్షతన జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాల సభ్యులకు పుట్టింటి కానుకగా మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి కార్యక్రమం చేపట్టి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్న సదుద్దేశ్యంతో వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు. మహిళల పేర్ల మీదనే ఇందిరమ్మ ఇళ్ల అందిస్తున్నామని, 3500 ఇండ్లు ఈ నియోజక వర్గంలో అందించామన్నారు. మహిళలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అందిస్తున్నాని స్పష్టంచేశారు. ప్రభుత్వ పరంగా మహిళల పేరునే అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్నామని, మీ అందరి ఆశీర్వాదం ప్రభుత్వం పై ఉండాలని తెలిపారు. ఈ రోజు గ్రామీణ ప్రాంతాల మహిళలతో పాటు వచ్చే నెల రోజులలో పట్టణ ప్రాంత మహిళలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని, మీ ఆశీర్వాదంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలో మీ ఆశీర్వాదం అందించాలని కోరుతున్నామని, ఇచ్చిన హామీలని ఒకటి తరువాత ఒకటి అమలు చేస్తున్నామని స్పష్టంచేశారు. శాసనసభ్యుడు గండ్ర నారాయణరావు మాట్లాడుతూ మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేసి ఒక మెగా వాట్ వరకు విద్యుత్ ఉత్పత్తి చేయడం వల్ల 6 కోట్ల రూపాయలు నిధులు లభిస్తాయని అన్నారు. మహిళా సంఘాలకు పాడి పరిశ్రమలకు కృషి చేస్తామని అన్నారు. భూపాలపల్లి, మంథని నియోజక వర్గాలకు ఒకటి చొప్పున మహిళలకు పెట్రోల్ బంకులు ఏర్పాటుకు స్థల సేకరణ జరుపుతున్నామని తెలిపారు. మహిళల పేరు మీదనే వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు, మీ సేవ కేంద్రాలు, డైరీ పరిశ్రమలతో పాటు చిరు వ్యాపారాలకు కూడా మహిళలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. కుందూరుపల్లి వద్ద మహిళ కోసం వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని అక్కడి నుండి ఉచితం బస్సు ప్రయాణం సైతం కల్పిస్తున్నామని అన్నారు

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా చేసేందుకు అన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు పంపిణీ కార్యక్రమం పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో పాటు 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హులైన మహిళకు ఇందిరమ్మ చీరెలు పంపిణీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పి సంకీర్త్, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డి ఆర్ డి ఓ బాలకృష్ణ, ఉపాధి హామీ పథకం రాష్ట్ర సభ్యులు రమేష్, మహిళా సమాఖ్య సంఘాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





# డి సి సి అధ్యక్షులుగా దేవి ప్రసన్న నియామకం హర్షణీయం..

- **కష్టపడే కార్యకర్తకు న్యాయం జరిగింది అనడానికి నిదర్శనం..**
- **మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కూరపాటి.సౌజన్య**

**మణుగూరు.నవంబర్ 23 (డి డి 9వార్త) :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తోట. దేవి ప్రసన్న ను నియమించడం హర్షణీయం అని ఆమె అన్నారు. ఆదివారం నాడు డి సి సి అధ్యక్షులుగా ఎన్నికైన దేవీప్రసన్న ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో కష్టపడి పనిచేసి అంచలంచెలుగా ఎదుగుతూ మహిళా కాంగ్రెస్ ను గ్రామ స్థాయి నుండి, జిల్లా స్థాయి వరకూ ప్రతి కార్యకర్తతో సత్సంబంధాలను కలిగి ఉన్న వ్యక్తి దేవి ప్రసన్న అని ఆమె తెలిపారు. గత ప్రభుత్వం లో ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురిచేసి, అక్రమ కేసులు బనాయించినా భయపడకుండా కార్యకర్తలకు ఏ అవసరం వచ్చినా తను ఒక మహిళా అనే విషయం మరిచిపోయి నేనున్నా అని కార్యకర్తల కోసం,పార్టీ కోసం కష్టపడ్డ వ్యక్తి కి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం సంతోషకరం అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల.స్వరూప, నసీమా బేగం, సప్పిడి.మాధురి,ఇస్లావత్ ద్వాలి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక కుటుంబాలని చీకటి పాలు చేసిన కేంద్రం. టి ఎన్ టీ యు సి


- **కోట్లాది కార్మిక కుటుంబాల్ని చీకటిపాలు.**
- **ఇది భారత కార్మికవర్గ చరిత్రలో బ్లాక్ ఫ్రైడే.**
- **ఇది కార్పొరేట్ వర్గాలకు గుడ్ఫైడే.**
- **ఈ లేబర్ కోడ్ ల ను తరిమికొట్టే వరకు పోరాడాలనిఎస్ సి ఎల్ యూ, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు పిలుపునిచ్చారు.**



**డిడి9వార్త /రామగుండం నవంబర్ 23:**

నాలుగు లేబర్ కోడ్స్ అమలుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్! దాదాపు యాభై కోట్ల కార్మిక కుటుంబాల జీవితాల్ని చీకటిపాలు చేసే లేబర్ కోడ్స్ అమలు కోసం కేంద్ర ప్రభుత్వం శుక్రవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పైగా ప్రధాని మోడీ ట్వీట్ చేస్తూ, "ఇది స్వాతంత్ర్యం తర్వాత కార్మిక వర్గ ప్రయోజనార్థం చేపట్టిన సంస్కరణ ల్లో ఒకటి" అని ఆత్మస్తుతి చేసుకున్నారు. ఈ చీకటి చట్టాల అమలు బడా పెట్టుబడిదారీ వర్గాలకు వరం వంటిది. కార్మిక వర్గానికి శాపం వంటిది. ఇప్పుడున్న 29 లేబర్ చట్టాలు కల్పిస్తున్న కనీస సౌకర్యాలు, హక్కులను సైతం ఇక అధికారికంగా కాలరాయడమే. చట్టబద్ధ హక్కుల్ని చట్ట విరుద్ధంగా కాలరాసే దశ నుండి ఇక చట్టబద్ధంగా కాలరాసే దశకు మలుపు తిరిగే చీకటి పరిణామమిది. ఆచరణలో పారిశ్రామిక, కార్పొరేట్ వర్గాల దాడికి శ్రామిక, కార్మికవర్గాల్ని బలిపశువు చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమేనని నిమ్మకాయల ఏడుకొండలు అన్నారు. ఆదివారం టిఎన్టియుసి ఆధ్వర్యంలో రామగుండం డివిజన్లోని బొగ్గు గనులపై నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ... దేశ, విదేశీ కార్పొరేట్ వర్గాలకు "శుభ శుక్రవారం" (గుడ్ ఫ్రైడే) కాగా, శ్రామిక కార్మికవర్గాలకు "చీకటి శుక్రవారం" (బ్లాక్ ఫ్రైడే) గా చరిత్రలో నిలుస్తుంది.కరోనా కంటే ముందే వేజ్ కోడ్ ని పార్లమెంట్ ఆమోదించింది. మరో మూడింటిని కరోనాలో ఆమోదించింది. వీటిని వ్యతిరేకిస్తూ గత ఏడు సంవత్సరాల నుండి వరసగా సార్వత్రిక సమ్మెలతో సహా భారత కార్మికవర్గం చేస్తున్నది. సింగరేణి గని కార్మికులు ఈ సార్వత్రిక సమ్మెల లో పాల్గొని తమ చైతన్యాన్ని ప్రదర్శించారు. ఇప్పటికే కార్మిక వర్గాన్ని రాచిరంపాన పెడుతున్న సింగరేణి యాజమాన్యానికి ఈ నాలుగు లేబర్ కోడ్ లు మరింత అజ్యం పోసి నిప్పు రాజేసే విధంగా ఉన్నాయి. గని కార్మిక వర్గం పోరాటాలను ఉదృతం చేసి కేంద్ర ప్రభుత్వ విధానాలను వెనక్కి కొట్టడానికి సమరశీల సంఘటిత పోరాటాలు నిర్వహించాల్సి ఉంది.ఈ కార్మిక వ్యతిరేక చర్యను ఖండిద్దాం.కార్మికవర్గాన్ని ట్రేడ్ యూనియన్లుగా ఐక్యంగా సమీకరించాల్సి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిగంటి దామోదర్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంట్ టి ఎన్ టి యుసి అధ్యక్షుడు, పెగడపల్లి రాజనర్సు రామగుండం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కొండే శ్రీనివాస్ రామగుండం కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి, బెక్కం వీరేందర్ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి, కార్పొరేషన్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు రాజబాబు, సుందిల్ల స్వామి, కనకం పోషం. తదితరులు పాల్గొన్నారు.

# శాంతి నిలయంలో అన్నదాన కార్యక్రమం








**బోనకల్,నవంబర్ 23,(డీడీ9 వార్త):**

మండల కేంద్రంలో స్థానిక శాంతి నిలయం నందు బోనకల్ గ్రామానికి చెందిన వాస్తవ్యులు పద్మ కుటుంబ సభ్యులు కూతురు సాహితి గాయత్రి కుమారుడు సాయి కుమార్ గుమ్మ సైదులు భార్య లక్ష్మి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం శాంతి నిలయంలోని అనాథ దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మ సైదులు మాట్లాడుతూ జీవితం చాలా చిన్నదని, ఉన్నంతకాలం సమాజం పట్ల బాధ్యత, సేవాగుణం, మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. అనంతరం శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ బిజిలీ మాట్లాడుతూ తన పుట్టినరోజు వేడుకలను శాంతి నిలయం నందు జరుపుకోవడం అభినందనీయం అన్నారు.ప్రతి ఒక్కరు మానవత్వంతో ఆలోచించి శాంతి నిలయంలో ఉన్న ధివ్యంగులకు చేయుత అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిస్టర్స్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు భద్రాచలం ఐటీడీఏలో గిరిజన దర్బార్

- **దర్బార్ కు అధికారులు సకాలంలో హాజరవ్వాలి - ఐటీడీఏ పీఓ బి రాహుల్**

**భద్రాచలం, నవంబర్ 23 (డిడి9 వార్త)**

భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో నవంబర్ 24, సోమవారం నాడు నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

గిరిజనుల సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రతి సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గిరిజనులు తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన కోరారు.గిరిజనులు సమర్పించిన అర్జీలను పరిశీలించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10:30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో తప్పనిసరిగా హాజరుకావాలని పీఓ రాహుల్ పేర్కొన్నారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన ఈ సందర్భంగా ఆదేశించారు.

# అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు

- **అర్హులకు అందని ఇందిరమ్మ**
- **ఇండ్లు : నూప రమేష్ బీజేపీ మండల అధ్యక్షులు**



**చర్ల, నవంబర్ 23( డిడి 9 వార్త)**

చర్ల మండలం లో ఆదివారం భారతీయ జనతా పార్టీ చర్ల మండల నాయకులు ఉప్పరి గూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న స్థానిక సమస్యల పై పంచాయతీ లోని గ్రామాలను సందర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పథకం ఇందిరమ్మ ఇల్లు. పేదల సొంతింటి కలను నెరవేర్చి వారి స్థితిగతులను మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు పథకం ప్రారంభించిందని అన్నారు. స్థానిక ప్రజలు ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లో జరిగిన అవకతవకల పై పార్టీ నాయకులకు వివరించారు. గన్నవరం గ్రామంలో ఉన్న అర్హులను గుర్తించకుండా అధికారులు నిర్లక్ష్యం వహించారని తెలిపారు. మారుమూల గ్రామాలలో మండల అధికారులు ఇందిరమ్మ ఇండ్లు అధికార పార్టీ అభ్యర్థులకు కేటాయించడం పై బీజేపీ మండల అధ్యక్షుడు నూప రమేష్ మండిపడ్డారు. ఈ పంచాయతీ లో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల అక్రమాలపై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు బాబా ఫహీం, కార్యదర్శులు శ్రీనివాస్ చారి, మాధవరావు, ఎంపీటీసీ ఇంచార్జి సరియం ధర్మ రాజు, పర్సిక వినయ్, కల్లూరి సావిత్రి, పి.భద్రమ్మ, సారమ్మ, వాసం కృష్ణ, పి.సుశీల తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా కుమ్మర్ల వన సమారాధన

- పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటరావు, పొదేం వీరయ్య
- భద్రాద్రిలో మొల్లమాంబ కాంస్య విగ్రహం ఏర్పాటుకు కృషి
- శాలివాహన కుమ్మర సంఘం భద్రాచలం

**భద్రాచలం నవంబర్ 23 (డిడి9 వార్త)**

సమాజంలో కుమ్మర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ పొదేం వీరయ్య అన్నారు. ఆదివారం భద్రాచలం శాలివాహన కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన

కుమ్మర్ల వన సమారాధన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ.... పద్మశ్రీ వనజీవి రామయ్య లాంటి వారు కుమ్మర్లకు వన్నె తెచ్చారని అన్నారు.

హక్కుల పరంగా కుమ్మర్లకు ప్రభుత్వం తరపున అందాల్సిన ఫలాలపై అసెంబ్లీలో చర్చిస్తానని తెలిపారు. వృత్తిదారులు కుండల తయరీకి మట్టి కోసం ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులతో మాట్లాడతానని వారు తెలిపారు. బీసీ ఐక్యవేదిక భద్రాచలం అధ్యక్షులు బొల్లిశెట్టి రంగారావు మాట్లాడుతూ... బీసీ బి గా ఉన్న కుమ్మర్లు సమిష్టితో రాజకీయంగా ఎదగాలని అన్నారు. బీసీ ల రాజ్యాధికారమే, ఐక్యవేదిక ముఖ్య ఉద్దేశమని అయినా అన్నారు. ఈ కార్యక్రమంలో వృత్తిదారులతో పాటు పలువురిని సన్మానించడం జరిగింది. అనంతరం వినోద ఆత్మకమైన మిమిక్రీ షో, మ్యాజిక్ షో ఏర్పాటు



చేయడంతో పిల్లలు పెద్దలు ఆసక్తిగా తిలకించారు. లక్కీ టిప్ ద్వారా మహిళలకు చీరలు అందజేశారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ కమిటీ వారు ఏర్పాటు చేశారు. గౌరవ సలహాదారులు గంగాధర వీరయ్య, గౌరవ అధ్యక్షులు నిమ్మనగొట్టి రవికుమార్, అధ్యక్షులు విజ్జిగిరి రాజా కిరణ్, ప్రధాన కార్యదర్శి ఇందారపు లక్ష్మణ్, కోశాధికారి విజ్జిగిరి రవి తేజలను, ఉపాధ్యక్షులు గంగాధర సతీష్, రెల్లీ తాతారావు, సహాయ కార్యదర్శులు కూనరపు పాపారావు, దాడిపల్లి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కొలిచలం నవీన్, ఆషాఢపు నవీన్, శ్రీరాముల రాము, బొడ్డిపల్లి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పండుగలా చీరలు పంపిణీ

- ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు..

**పినపాక /నవంబర్ 23 డి డి 9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలోని ఎమ్మార్ కర్యాలయం నందు తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి అర్హులైనటువంటి ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరల అందజేయాలని లక్ష్ లక్ష్యంతో నిర్ణయించిన సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు. వారు మాట్లాడుతూ.. మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గుర్తు చేస్తూ మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు దోహదపడే విధంగా అమలవుతున్నటువంటి పథకాలను వివరిస్తూ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళల పేరుమీద ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం, ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు కరెంటు ఫ్రీ, 500 కి గ్యాస్ సిలిండర్, మహిళా సంఘాలకు ఆర్థిక బలం కల్పించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.

పంపిణీ కార్యక్రమాన్ని దశలవారీగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకూ మొదటి దశ, పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి 9 వరకూ రెండో దశగా అమలు చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్వో కాంతారావు. ఎంపీ ఓ ప్రభుత్వ అధికారులు మరియు. మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదల.. హర్షించిన రైతాంగం..

**నవంబర్ 23 డిడి 9 వార్త**
**వెంకటాపురం.**

వెంకటాపురం మండలం పాత్రపురం పంచాయతీలో గల పాలెం గ్రామం ఆర్ అండ్. బి. రహదారి నుండి గోదావరి పాయకు దశాబ్దాలుగా రహదారి లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లగా ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన రోడ్డు పనులను ఆదివారం మండల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ చిడం మోహన్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. నాయకులు మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజలకు మౌలిక వసతులు రైతులకు అవసరమైన రహదారులు వంతెనలు సేవలు అందించడం ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యమని,అన్నివర్గాలప్రజలకుసమానన్యాయం చేస్తూఅభివృద్ధిని వేగవంతం చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమనివారుస్పష్టంచేశారు.



# నల్లగుంటలో ఇల్లు దగ్ధం

**డిడి 9 వార్త, వెంకటాపూర్ :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని నల్లగొండ గ్రామంలో ఆదివారం సాయంత్రం ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయింది. భాగ్యమ్మ ఇంట్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం దాచుకున్న రెండు లక్షల70,000 నగదుతో పాటు మనవడు పెళ్లి కోసం దాచిన నాలుగు తులాల బంగారం మంటలో కాలిపోయాయి

## రామగుండం నియోజకవర్గంలో మూడు గ్రామాల్లో గెలుపు దిశగా అడుగులు

**డిడి9వార్త /రామగుండం నవంబర్ 23:**

రానున్న ఎంపీటీసీ - జడ్పిటీసీ - సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో, ఈరోజు సాయంత్రం ఇసంపేట, మద్దిర్యాల, పొట్యాల మూడు గ్రామాలలో విడివిడిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించబడాయి. ప్రతి గ్రామంలోని సమావేశం అత్యంత ఉత్సాహంగా, జోష్‌తో ముందుకు సాగింది.ఈ సమావేశాలు అన్నీ రామగుండం ఎమ్మెల్యే శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ స్పష్టమైన ఆదేశాలు, మార్గదర్శకత్వం మేరకు ఏర్పాటు చేయబడ్డాయి.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరైనవారు:మాజీ కార్పొరేటర్ ఎం.డి. ముస్తఫా శ్రీ కోదండ రామాలయం చైర్మన్ గట్ల రమేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దూళికట్ట సతీష్ మూడు గ్రామాల ప్రజలను, కార్యకర్తలను ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని సాధించేందుకు ఇసంపేట,మద్దిర్యాల, పొట్యాల. గ్రామాల కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజ్ ఠాకూర్ నాయకత్వం వల్ల రామగుండం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి-సంక్షేమాలు ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయని, అదే నమ్మకంతో కాంగ్రెస్‌కు బలాన్నివ్వాలని సూచించారు. మూడు గ్రామాల్లో ఉన్న సమస్యలను పార్టీ తరపున త్వరితగతిన పరిష్కరిస్తామని పూర్తి భరోసా ఇచ్చారు.కార్యకర్తలే పార్టీ శక్తి.గ్రామస్థుల విశ్వాసమే కాంగ్రెస్ గెలుపు బాట” అని స్పష్టం చేశారు. సోషల్ మీడియా విభాగం ప్రజల సమస్యలను, ప్రభుత్వ వైఫల్యాలను, పార్టీ కార్యక్రమాలను సరైన రీతిలో ప్రజలకు చేరవేయడంపై దృష్టి పెడతామని తెలిపారు.ఈరోజు ఇసంపేట, మద్దిర్యాల, పొట్యాల గ్రామాల్లో జరిగిన సమావేశాలు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం దిశగా మరో బలమైన అడుగుగా నిలిచాయి.ప్రజల కోసం ప్రజలతో కలిసి ఇసంపేట, మద్దిర్యాల, పొట్యాల మూడు గ్రామాల్లో కాంగ్రెస్ ఘన విజయం లక్ష్యం దిశగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపు ఇచ్చారు.

